వేడుకగా కైశికద్వాదశి ఆస్థానం

తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:

కార్తీకమాసం శనివారం ఉదయం కైశికద్వాదశి పర్వదిన ఆస్థానం వేడకగా జరిగింది. తెల్లవారుజామున 4.30గంటల నుంచి 5.30గంటల లోపు శ్రీదేవిభూదేవిసమేత ఉగ్రశ్రీనివాసమూర్తిని ఆలయ మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఒక్క కైశిక ద్వాదశిరోజున మాత్రమే సూర్యోదయానికి ముందు స్వామి వారిని ఊరేగిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, మంత్రి ఆర్‌కెరోజా ,భక్తులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలుడు.. ఇల్లు దగ్ధం

రామకుప్పం, నవంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామంలో రాజగోపాల్ ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇల్లు దగ్ధమైన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. వంట గ్యాస్ వెలిగించే యత్నం చేస్తుండగా గ్యాస్ లీకు అయి అగ్నిప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రమాదంలో ఎవరూ ప్రమాదానికి గురికాకుండా క్షేమంగా బయటపడ్డారు. స్థానికులు ఫైర్ అధికారులకు సమాచారం అందించి మంటలు అదుపు చేశారు.

అర్హులకు పారదర్శకంగా సంక్షేమ ఫలాలు

ప్రభుత్వ పథకాల అమలులో జిల్లా అగ్రస్థానం
జడ్పీ సర్వసభ్య సమావేశంలో డిప్యుటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి

జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, హాజరైన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీటిసీలు, ఎంపిపిలు

చిత్తూరు, నవంబర్ 5 ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని డిప్యుటీ సిఎం నారాయణస్వామి, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పిలుపునిచ్చారు. జడ్పీ సమావేశభవనంలో శనివారం జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్యక్షతన జడ్పీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యుటీ సిఎం నారాయణస్వామి, రాష్ట్ర భూగర్భ గనులు, అటవీ, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎంపీ రెడ్డప్ప, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, రాష్ట్ర ప్రభుత్వ విదేశీవ్యవహారాల సలహాదారులు జ్ఞానేంద్రరెడ్డి, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, ఎంఎస్ బాబు, వెంకటేగౌడ, ఆదిమూలంలు, ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రమణ్యం, భరత్‌లు, జడ్పీ వైస్ ఛైర్మన్లు భూమిరెడ్డి ధనంజయరెడ్డి, రమ్యలు, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో డిప్యుటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చుతుందన్నారు. పాఠశాలల విలీన ప్రక్రియతో మిగులుగా వున్న అదనపు తరగతి గదులను అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు వినయోగించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపడానికి అధికారులు కలసికట్టుగా విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 21వ తేదీన జరిగే సామూహిక గృహ ప్రవేశాలకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా వుండాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యేలు నియోజకవర్గాల స్థాయిలో సమీక్షలు నిర్వహించి పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంకు ముందుకు తీసుకెళ్ళాలన్నారు. అలాగే నాడు-నేడు కార్యక్రమం పర్యవేక్షణ బాధ్యతలను తల్లిదండ్రుల కమిటీ, ప్రధాన ఉపాధ్యాయులు సమన్వయంతో విధులు నిర్వర్తించి త్వరితంగా పూర్తి చేయాలన్నారు. జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా చేసుకొని పరిపాలన సాగిస్తుందన్నారు. జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ముందడుగు వేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలను పారదర్శకంగా అర్హులైన వారికి అందించడానికి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందన్నారు. ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమం అద్భుత ఫలితాలను ఇస్తోందని, విద్యకు ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు రుణపడి వుండాలన్నారు. అలాగే పిల్లలకు పాఠశాలల్లో జావ అందించడానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ కోరిన ప్రశ్నకు మంత్రులు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ జిల్లాను పథకాల అమలులో అగ్రస్థానంలో నిలపడానికి ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గ పరిధిలో ఉపాధ్యాయుల కొరత నెలకొందని దీనిపై ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కెవిబిపురం మోడల్ పాఠశాలలో 600 మంది విద్యార్థులు వుండటంతో ఇక్కడ అదనపు తరగతి గదుల నిర్మాణంకు చర్యలు చేపట్టాలని జడ్పీటిసీ కోరారు. అలాగే కుప్పంకు లా కళాశాల మంజూరు చేయాలని కుప్పం జడ్పీటిసీ సమావేశంలో కోరారు. అలాగే కులబలకోట మండలంకు పిహెచ్‌సి మంజూరు అయ్యిందని, దీనికి నిధులు మంజూరు చేయాలని, అలాగే ఎంపిపిల వేతనాలు, అలవెన్స్‌ల పెంపును పరిశీలించాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ, డ్వామా పిడి చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు, సమగ్ర శిక్షా ఎసిపి వెంకటరమణారెడ్డి, చిత్తూరు ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, జడ్పిటిసీలు, ఎంపిపిలు, జడ్పీ కో-అప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిపిలకు రూ.8 వేలు అలవెన్స్ : జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి

మండల పరిషత్ అధ్యక్షులకు నెలకు 8 వేల రూపాయల అలవెన్స్‌ను మంజూరు చేయడం జరుగుతుందని జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి సభకు వివరణ ఇచ్చారు. ఈ నిధులను మండల పరిషత్ సాధారణ నిధుల నుండి వినయోగించుకోవడానికి ఎంపిడిఓలకు తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

సామాన్యుడికి మరింత సంతృప్తికర

దర్శనం దిశగా అడుగులు!

టిటిడి ఇఓ ధర్మారెడ్డి కార్యాచరణ



ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

"ఆపదమొక్కులవాడా... అనాథరక్షకా... గోవింద, ఏడుకొండలవాడ వేంకటరమణా గోవింద"అంటూ ఏడుకొండలకు చేరుకుంటున్న సామాన్యభక్తుల సంఖ్య రెట్టింపవుతున్న వేళ అందరికీ మరింత తక్కువ సమయంలో,సంతృప్తికరంగా ఆ దేవదేవుని దర్శనభాగ్యం కల్పించాలనే ఉద్దేశ్యం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఆలోచన. అందుకు అనుసరించాల్సిన వ్యూహం, కార్యాచరణపై సూచనలు,సలహాలు తీసుకునేందుకు అడుగులేస్తున్నారు. ఇప్పటికే తిరుమలలో సామాన్యభక్తులకు పెద్దపీట వేస్తూ ధర్మారెడ్డి తనదైన స్థాయిలో పాలన సాగిస్తున్నారు. వారాంతంరోజుల్లోనేగాక సాధారణ రోజుల్లోకూడా తిరుమలకు లక్షమంది వరకు భక్తులు చేరుకొంటుండటం, గంటల తరబడి క్యూలైన్లలో, కంపార్టుమెంట్లలో భక్తులు నిరీక్షిస్తుండటం తెలిసిందే. ఈ నిరీక్షణ సమయాన్ని తగ్గించేందుకు గత కొన్నినెలలుగా అంగప్రదక్షణ టోకెన్లు, వృద్ధులు, దివ్యాంగులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు,చంటిపిల్లల తల్లిదండ్రుల దర్శనాలు పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో జారీచేస్తున్నారు. దర్శన సమయానికి కొన్ని గంటల ముందు భక్తులు తిరుమలకు చేరుకునేలా చూస్తూ, వైకుంఠమ్ క్యూలైన్ల ద్వారా ఆలయంలోనికి వెళ్ళేలా ప్రణాళికలు అమలుచేస్తున్నా భక్తులకు సకాలంలో తక్కువ సమయంలో దర్శనం చేయించలేకపోతూన్నారు. ఇదే విషయాన్ని పలువురు భక్తులు కూడా డయల్ యువర్ ఇఓ కు తెలిపారు. ఈ నేపథ్యంలో తిరుమలకు చేరుకునే భక్తులకు మరింత త్వరగా, సకాలంలో సంతృప్తికర దర్శనం చేయించాలనే కోణంలో ఇఓగా ధర్మారెడ్డి కార్యాచరణకు యోచిస్తున్నారు. ఇందుకోసం ఉదయం వేళ అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో పూర్తిస్థాయిలో మార్పుతీసుకువస్తున్నారు. ఉదయం 5.15గంటల నుంచి 7.30-8గంటల వరకు అమలవుతున్న విఐపి బ్రేక్ సమయాన్ని మార్పుచేశారు. ఉదయం 8గంటల నుంచి 10.30గంటల వరకు అమలుచేయడం వల్ల వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో నిరీక్షించే సామాన్యభక్తులకు మరింత తక్కువ సమయంలో గోవిందుని దర్శనం చేయించవచ్చనే ఆలోచనతో ఉన్నారు. అదేగాక గత కొంతకాలంగా వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో కూడా పూర్తిగా విఐపి బ్రేక్ దర్శనాలను రాజ్యాంగపరమైన హోదాలో ఉన్న ప్రొటోకాల్ పరిధిలోని విఐపిలకే పరిమితం చేశారు. దీనివల్ల మిగిలిన సమయం పూర్తిగా సామాన్యభక్తుల దర్శనానికే కేటాయించేలా ఆలయ అధికారులకు సూచనలుచేశారు. విఐపి బ్రేక్‌దర్శనాలను ఆన్‌లైన్ చేయడం ద్వారా మరింతగా టిక్కెట్లను కుదించవచ్చనే ఆలోచన లేకపోలేదు. అయితే ఇది ఎంతవరకు సాధ్యమనేది చూడాలి. ఆలయంలో శ్రీనివాసుడికి జరిపించే ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో జారీతోబాటు ఆఫ్‌లైన్‌లోపరిమితంగానే కుదించారు. రోజంతా మిగిలిన సమయాన్ని సర్వదర్శనం భక్తులకే దర్శనం చేయించేలా ఇఓ ధర్మారెడ్డి, ఆలయ వర్గాలు ప్రాధాన్యతనిస్తున్నారు.

సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీతో కొంతవరకు సామాన్యభక్తులు కొండకు సకాలంలో చేరుకుని స్వామివారిని కొన్నిగంటల్లోపే దర్శనం చేసుకుంటున్నారు. సాధారణంగా శుక్ర,శని,ఆదివారాల్లో తిరుమలలో విపరీతంగా భక్తులు ఉంటారు. సరాసరి లక్షమందికిపైగా చేరుకుంటున్న భక్తులకు రోజువారీలో 90వేల మంది వరకు దర్శనం చేసుకుంటున్నారు. ఇక సాధారణరోజుల్లో రోజుకు 70, 80వేలమందివరకు భక్తులు వెంకన్నను దర్శించుకుంటున్నారు. రద్దీ పెరిగితే తిరుమలలో సామాన్యభక్తులకు 20గంటలు నుంచి 30గంటలపైగా కూడా దర్శన సమయం కేటాయిస్తున్నారు. ఈ దర్శన సమయాన్ని తగ్గించాలని ఇఓ ధర్మారెడ్డి కసరత్తు చేపట్టారు. భక్తుల నుంచి సూచనలు,సలహాలు తీసుకునే దిశగా యోచిస్తున్నారు.

నకిలీ అటవీ అధికారి అరెస్టు

అరెస్టు చేసిన ముద్దాయితో సీఐ ఎస్సైలు

సదుం,నవంబరు 5 ప్రభాతవార్త

మండల పరిధిలో నకిలీ అటవీ అధికారి అని చెప్పి డబ్బులు దొంగలించుకుపోయిన వ్యక్తిని శనివారం అరెస్టు చేసారు. చౌడేపల్లె రూరల్ సీఐ మధుసూధన్‌రెడ్డి తెలిపిన మేరకు గత నెల 29న మండల పరిధిలోని 79 ఏ చింతమాకులపల్లె పంచాయతీ గురికానివారిపల్లెకు చెందిన జె.చిన్నప్ప అనే వ్యక్తి ఇంటిలో రూ.2లక్షలు నగదు దొంగతనం జరిగింది. దీనిపై ఆయన సదుం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై మారుతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం తాటిగుంటపాలెం బస్టాపు వద్ద అనుమానాస్పదంగా ఒక వ్యక్తి తిరుగుతున్నట్లు సమాచారంరావడంతో వెళ్లి పట్టుకుని వచ్చారు. అతనిచ్చిన సమాచారం మేరకు పీలేరు మండలం మొరవపడ్డిపల్లెకు చెందిన వి.విశ్వనాధం అలియాస్ అమరనాధరెడ్డి గత వారం గురికానివారిపల్లెకు వెళ్లి అక్కడేరెండు మూడు రోజులు బసచేశాడు. ఈక్రమంలో రైతులతో గ్రామస్థులతో పరిచయం చేసుకున్నాడు. తాను అటవీ అధికారినని తనకు కోళ్ల కావాలని చెప్పి కోళ్ల కొనుక్కున్నాడు. డబ్బు తీసుకువెళ్లి ఇంటిలో పెడుతున్న చిన్నప్పను గమనించాడు. అతను బీరువా తీసి తాళాలు ఎక్కడ పెడతాడో చూసుకున్నాడు. చిన్నప్ప వ్యవసాయ పనులకు వెళ్లిన సమయంలో విశ్వనాధం చాకచక్యంగా ఇంటిలోకి ప్రవేశించి బీరువా తాళాలు ఎత్తుకుని బీరువా తీసి అందులోని రూ.2లక్షలను చోరీ చేసుకుని వెళ్లిపోయాడు. దీనిపై చిన్నప్ప పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విశ్వనాధంను అరెస్టు చేసి అతని నుంచి రూ.లక్షా యాభైవేలను రికవరీ చేశారు. ఇతను గతంలో కూడా పలు దొంగతనాల కేసులలో జైలుకు వెళ్లి వచ్చాడు. జల్సాలకు అలవాటుపడి నకిలీ అధికారుల అవతారం ఎత్తి ఇలా దొంగతనాలు చేస్తుంటారని, కొత్తవాళ్లు ఎవరైనావస్తే వెంటనే 100కు డయల్ చేసి చెప్పాలని ఈసందర్భంగా సీఐ చెప్పారు.

పథకాల అమలులో జిల్లా అగ్రస్థానం

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

చిత్తూరు, నవంబర్ 5 ప్రభాతవార్త:

రాష్ట్ర స్థాయిలో ఇళ్ళ నిర్మాణాలు, నాడు-నేడు కార్యక్రమంలో జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర భూగర్భ గనులు, అటవీ, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. జడ్పీ సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపడానికి జిల్లా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జడ్పీటిసీలు, ఎంపిపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు జడ్పీ సమావేశం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నారని, సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలను మరుసటి సమావేశం జరిగేలోపు పరిష్కరించేలా కలెక్టర్ హరినారాయణన్‌కు ఆదేశాలు జారీ చేశామన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమం ద్వారా స్థానికంగా ప్రజలకు అవసరమైన మంచినీటి సరఫరా, సిసి రోడ్ల నిర్మాణాలు వంటి మౌళిక సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అవసరమైన చోట్ల సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు, మంచినీటి సౌకర్యం వంటి పలు మౌళిక వసతులను దాదాపుగా పూర్తి చేస్తున్నామన్నారు. మిగిలిన పనులను ప్రతి సచివాలయం పరిధిలో మౌళిక వసతుల కల్పనకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 20 లక్షల రూపాయలను మంజూరు చేశారని ఈ నిధులతో ఆ పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటామన్నారు.

షార్‌లో నిఘా అవగాహన వారోత్సవాలు

శ్రీహరికోట (తడ), నవంబర్ 5 ప్రభాతవార్త

శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో నిఘా అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 31న ప్రారంభమైన ఈ వారోత్సవాలు వారంరోజుల పాటు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులకు వివిధ పోటీలు నిర్వహించారు. వ్యాసరచనతో పాటు పలు పోటీలు పూర్తి చేసి విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. ముఖ్య అతిథిగా విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ప్రదీప్‌కుమార్ పాల్గొని ఆన్‌లైన్ ద్వారా పలువురు అధికారులు, ఉద్యోగులతో మాట్లాడారు. అధికార కార్యక్రమాలు ఎలా నిర్వహించాలనే దానిపై అవగాహన కల్పించే విధంగా ఆయన ప్రసంగం కొనసాగింది. ఈ కార్యక్రమాలలో షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్, అసోసియేట్ డైరెక్టర్ ఆర్.వెంకటరామన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, జీవీ మహేష్, గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతలు
5/11/2022

- తిరుపతి 30 డిగ్రీలు
- చిత్తూరు 32 డిగ్రీలు
- మదనపల్లి 25 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 32 డిగ్రీలు
- వెంకటగిరి 32 డిగ్రీలు
- గూడూరు 33 డిగ్రీలు

బంగారం ధరలు
5/11/2022

22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,770

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,204

కోడిగ్రుడ్ల ధరలు
5/11/2022

కోడిగ్రుడ్డు :రూ.6.00

1 డజను: రూ.72.00

మంత్రి రోజా చొరవతో పుత్తూరు పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు

పుత్తూరు, నవంబరు 5 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లాలో కొత్తగా పుత్తూరు కేంద్రంగా పుత్తూరు పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటైంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం సబ్ డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్టుగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో గతంలో వున్న పుత్తూరు పోలీస్ సబ్ డివిజన్ రద్దయిపోయింది. దాంతో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పుత్తూరు కేంద్రంగా సబ్ డివిజన్ వుండాలని పట్టుబట్టి ముఖ్యమంత్రి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు. ఆ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో సబ్ డివిజన్ ఏర్పాటు చేసినట్టు మంత్రి రోజా తెలిపారు. కొత్తగా ఏర్పడిన సబ్ డివిజన్‌లో వడమాలపేట, పుత్తూరు అర్బన్, నారాయణవనం, పిచ్చాటూరు, కె.వి.బి.పురం, నాగలాపురం, సత్యవేడు, వరదయ్యపాలెం పోలీస్‌స్టేషన్లను చేర్చారు. సబ్ డివిజన్ పరిధిలోకి పుత్తూరు అర్బన్, పుత్తూరు రూరల్, సత్యవేడు సర్కిళ్లు వస్తాయి. గతంలో వడమాలపేట రేణిగుంట సర్కిల్ పరిధిలో వుండగా ఇపుడు ఆ స్టేషన్‌ను పుత్తూరు రూరల్ సర్కిల్‌లో కలిపారు.

తెప్పలపై పద్మావతీ సమేత కల్యాణవెంకన్న విహారం

తామరగుంట పుష్కరిణిలో తెప్పపై ఊరేగేతున్న పద్మావతీదేవి సమేత కల్యాణవేంకటేశ్వరస్వామి

నారాయణవనం, నవంబర్ 5 ప్రభాతవార్త :

నారాయణవనంలో ప్రసిద్ధి చెందిన పద్మావతీదేవి సమేత కల్యాణవేంకటేశ్వరుని వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మూడవరోజు తెప్పలపై శ్రీదేవి,భూదేవి సమేత కల్యాణవేంకటేశ్వరుడు ఘనంగా ఊరేగారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం అమ్మవారిని, స్వామివారికి ఉదయం సుప్రభాతసేవలతో మేల్కొలిపి, శుద్ధి, నిత్యకైంకర్యపూజయ బలి, శాత్తుమొర నిర్వహించారు. అనంతరం వివిధ రకాల సుగంధద్రవ్యాలతో అభిషేకం చేసిన తర్వాత పుష్పాలతో సుమనోహరంగా అలంకరించారు. అనంతరం 10 గంటలకు శ్రీదేవి,భూదేవి సమేత కల్యాణవేంకటేశ్వరునికి స్నపనతిరుమంజనం నిర్వహించారు. తామరగుంట పుష్కరణిలో సాయంత్రం నిర్వహించిన తెప్పోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు టిటిడి అధికారులు ప్రసాదాలను అందించారు. పుత్తూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్, స్థానిక ఎస్ఐ పరమేష్‌నాయక్, టిటిడి విజిలెన్స్, సెక్యూరిటి సిబ్బంది గట్టి బందోబస్తును చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటి నాగరత్న, ఎఇఓ మోహన్, సూపరిడెంటెండ్ ఏకాంబరం, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ భరత్, షరాబు శనయై, అర్చకులు శ్రీధర్‌భట్టాచార్యులు, శ్రీనివాసభట్టాచార్య, నరసింహరాఘవ భట్టాచార్యులు, భక్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అలిపిరి నడకమార్గంలో భక్తులను అవమానిస్తున్నారు

-"డయల్ యువర్ ఇఓ"లో భక్తులు

8న చంద్రగ్రహణంతో కాణిపాకం ఆలయం మూసివేత

4 లో

చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్లదాడి

వైసిపి రౌడీ రాజకీయానికి పరాకాష్ట - దాడిని ఖండించిన తెలుగుదేశం నాయకులు

చిత్తూరురూరల్, నవంబరు 5 ప్రభాతవార్త:
ప్రజానాయకుడు చంద్రబాబునాయుడు ప్రభంజనాన్ని చూసి పరదా నాయకుడికి భయం పట్టుకొని రాళ్ల దాడి చేయించారని, ఎదురుగా వచ్చి నిలబడే ధైర్యం లేక చీకట్లో దాడి చేసే దుస్థితికి వైసిపి నాయకులు దిగజారిపోయారని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. శనివారం కొంగారెడ్డిపల్లెనికరుమారియమ్మగుడివద్దచంద్రబాబు నాయుడు

కాన్వాయ్‌పైరాళ్లదాడికి కొబ్బరికాయలు కొట్టి నిరసన వ్యక్తం చేసారు.

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, దాడికి పాల్పడిని వైసిపి రౌడీలను శిక్షించాలని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్సీ రాజసింహులు, మాజీ మేయర్ కఠారి హేమలత, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రాణి, కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, క్రిస్టియన్‌సెల్ అధ్యక్షుడు మేషక్, నియోజ కవర్గ మహిళా కార్యదర్శి అనురాధ, దుర్గాచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుని దర్శించుకున్న నంద్యాల ఎంపీ

కాణిపాకం, నవంబర్ 5 ప్రభాతవార్త:

కర్నూలు జిల్లా నంద్యాల పార్లమెంట్ సభ్యుడు బ్రహ్మానందరెడ్డి శనివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు.ఆలయదర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఛైర్మన్ఎ.మోహన్‌రెడ్డిఅర్చకులుఆలయమర్యాదలతోరాజ గోపురంవద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పా ట్లు చేశారు. ఆయనవెంట స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతి సాగర్‌రెడ్డి, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి,ఆలయసూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తాగుడు వద్దన్నందుకు వ్యక్తి ఆత్మహత్య

కాణిపాకం, నవంబర్ 5 ప్రభాతవార్త:
తాగుడు మానేయమని ఒత్తిడి తేవడంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాణిపాకంలో శనివారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై మనోహర్ కథనం మేరకు.. బైరెడ్డిపల్లె మండలం బేలుపల్లెకు చెందిన శంకర్య కుమారుడు గోపి(48) అనే వ్యక్తి తాగుడుకు బానిసయ్యాడు. ఈనేపథ్యంలోభార్యాబిడ్డలనువదిలి ఈనెల 3న కాణిపాకంకు వచ్చాడు. ఇక్కడే వుంటూ మద్యం సేవిస్తున్న గోపి శనివారం ఉదయం స్థానిక బస్టాండు సమీపంలోని వంద అడగుల రోడ్డు పక్కన వున్న బాత్‌రూంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకుకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మనోహర్ తెలిపారు.

7న గణనాధునికి అన్నాభిషేకం

కాణిపాకం, నవంబం 5 ప్రభాతవార్త:
కాణిపాకంశ్రీవరసిద్ధివినాయకస్వామిదేవస్థానంలోఈనెల7నస్వామివారికిఅన్నాభిషేకంను నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ ఎస్.రాణాప్రతాప్ తెలిపారు. ఈకార్యక్రమానికి కాణిపాకంకు చెందిన సల్లా సుబ్బరాయలుశెట్టికుమారులుఉభయదారులుగావ్యవహరించనున్నారు.ఈసందర్భంగాఉదయంనుండి సాయంత్రం 5గంటలవరకుప్రధానఆలయంలో స్వామివారికి జరిగే అన్ని రకాల అభిషేకాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా క్షీరాబ్ధి ద్వాదశి వేడుకలు

పుంగనూరు, నవంబరు 5 ప్రభాతవార్త :
పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో కార్తీకద్వాదశి సందర్భంగా క్షీరాబ్ధిద్వాదశి పండుగను హిందూకుటుంబాలు తమతమ ఇండ్లలోఘనంగా నిర్వహించుకున్నాయి. ఈసందర్భంగా శనివారం సాయంత్రం వరకు ద్వాదశి గడియలుండడంతో తమ ఇండ్లలోని బృందావనం వద్ద తులసికోటలో ఉన్న తులసీ అమ్మవారి మొక్కపక్కన ఉసిరిక మొక్కనుంచి వాటిని శ్రీలక్ష్మీదేవి,శ్రీమన్నారయణమూర్తులుగా భావించి కలశం ప్రతిష్టించి పూజలు నిర్వహించుకున్నారు.క్షీరాబ్ధి ద్వాదశి నిర్వహణలో ఈఏడాది ప్రతి హిందూకుటుంబం కూడా శ్రద్ధాభక్తులతో తమ తమ శక్త్యానుసారం పూజలను చేశారు. ఈసందర్భంగా శ్రీరామానుజజియ్యర్ కూటమి సూచించిన మేరకు పలు ప్రాంతాలలో పేదలకు అన్నదాన వితరణ నిర్వహించారు.

అంతరాష్ట్ర ఎగ్జిబిషన్ పోటీల్లో ప్రథమ స్థానం

కుప్పం, నవంబర్ 5 ప్రభాతవార్త

తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరిలోని పిఎస్‌వి పాలిటెక్నిక్ కాలేజ్‌లో జరిగిన పిఎస్వీట్రానిక్స్ 2022 అంతరాష్ట్ర స్థాయి ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్‌లో కుప్పం డా॥ వైసి జేమ్స్ ఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ విదగ్యార్థులు ప్రతహ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ జగన్నాథరావు తెలిపారు. కళాశాలకు చెందిన ఫైనలియర్ విద్యార్థులు ప్రవీణ్, సాయిభరత్, కేశవలు అతి తక్కువ ఖర్చుతో ప్రాణవాయువును పంపింగ్ చేసే వెంటిలేటర్‌ను తయారు చేశారు. దీని ధర రూ 7500లుగా మాత్రమే పేర్కొన్నారు. అలాగే ఇసిజి సౌకర్యం కూడా అమరా ్చరు. దీంతో ఈ ప్రాజెక్టుకు ప్రథమ స్థానం లభించింది. ఈసందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ జగన్నాథరావు, సుబ్బన్న, మరుగుత్తి భరత్, ప్రవీణ్‌కుమార్, సయ్యద్ హుసేన్, నిరంజన్, నరసింహులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

శాంతిపురం, నవంబర్ 5 ప్రభాతవార్త
రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈనెల 3వతేది మండలంలోని నాయనపల్లికి చెందిన రామకృష్ణప్ప (68) ద్విచక్రవాహనంలో వెళ్తుండగా మరో వాహనం ఢీకొంది. దీంతో అతనికి తీ వ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం బెంగళూరు ఆస్పత్రికి తరలించగా అక్కడ శనివారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

కాణిపాకం, నవంబర్ 5 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు శనివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు చిత్తూరుకు చెందిన దివంగతచంద్రమౌళిజ్ఞాపకార్థంజలజ,కుప్పస్వామిదంపతులు నిత్యాన్నదానంకు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొతా ్తన్నికుటుంబసభ్యులతోకలసిఆలయఏఈఓవిద్యాసాగర్‌రెడ్డి,టెంపుల్ఇన్స్పెక్టర్‌బాబులకు అందజేశారు.

గణనాధుని సేవలో తెలంగాణా హైకోర్టు జడ్జి

కాణిపాకం, నవంబర్ 5 ప్రభాతవార్త:
తెలంగాణా రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ ఎన్.రాజేశ్వరరావు కుటుంబసమేతంగా శనివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు,

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

రీసర్వే తొందరగా పూర్తి చేయాలి

సదుం,నవంబరు 5 ప్రభాతవార్త
మండల పరిధిలో జరుగుతున్న జగనన్న భూహక్కు రీసర్వే పనులను వేగవంతం చేయాలని పలమనేరు ఆర్డీవో శివయ్య ఆదేశించారు. శనివారం ఆయన సదుం తహశీల్దారు కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం రీసర్వే ఏఏ గ్రామాలలో ఎంత మేర పూర్తయింది అనిఅడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దారు చంద్రశేఖర్, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

కురబ కమ్యూనిటీ స్థలం ఆక్రమణకు యత్నం

- జెసిబితో చేస్తున్న పనులను అడ్డుకున్న కురబ సంఘ నేతలు

కుప్పం, నవంబర్ 5 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గంలోని కురబ కులస్తులకు కమ్యూనిటీ హాలు (కనకదాసు కళ్యాణమండపం)కు 1.15 ఎకరాలను గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో పిఇఎస్ వైద్య కళాశాల సమీపంలో ప్రభుత్వం భూమిని కేటాయించిన విషయం విదితమే. ఈభూములను కొందరు ఆక్రమించేందుకు యత్నిస్తున్నా రన్న సమాచారం తెలుసుకున్న కురబ సంఘ నేతలు అక్కడకు చేరుకున్నారు. అక్కడ చదును పనులు చేస్తున్న జెసిబిని అడ్డుకున్నారు. ఈసందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ తమ కమ్యూనిటీ హాలుకు కేటాయించిన స్థలంను ఎవరైనా ఆక్రమిస్తే కురబకులస్తులు ఏకమై తాట తీస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కురబ సంఘం నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌చే వీధి దీపాల వితరణ

కుప్పంరూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త

కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ తరపున పెద్ద బంగారునత్తం పంచాయతీకి ఉచితంగా వీధి దీపాలను కళాశాల ఛైర్మన్ బిసి నాగరాజ్, వైస్ ఛైర్మన్ డా॥ సునీల్‌రాజ్ వితరణగా అందించారు. ఈసందర్భంగాఛైర్మన్ బిసి నాగరాజ్ మాట్లాడు తూ పంచాయతీలో ప్రజల ప్రాథమిక అవసరాలు మెరుగుపరచేందుకు తమ కళాశాల ఎల్లప్పుడూముందుంటుందన్నారు.పంచాయతీలోనివిద్యార్థులువిద్యావంతులుగాఎదగాలని ఆకా ంక్షించారు. సర్పంచ్ రోహిత్ రవి మాట్లాడుతూ పంచాయతీకి మౌలిక వసతుల కల్పనకు కెఇసి యాజమాన్యం ముందుకురావడంపట్లవారికిపంచాయతీప్రజలతరపున కృతజ్ఞతలు తెలిపారు.సిఇఒ సాగర్ రాజ్,ప్రిన్సిపాల్ డా॥సుధాకర్‌బాబు,వైస్‌ప్రిన్సిపాల్‌డా॥భాస్కరన్,ఆర్‌అండ్‌డి డైరెక్టర్ డా॥ కోదండ రామయ్య పాల్గొన్నారు.

తెదేపా నేత త్రిలోక్‌చే భారీ ఎత్తున అన్నదానం

కుప్పంరూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నేత, కుప్పం మున్సిపల్ క్లస్టర్ ఇన్‌చార్జ్ డిఎస్. త్రిలోక్ నాయుడు శనివారం కుప్పంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన తన జన్మదినం సందర్భంగా మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా సుమారు 500మందికి అన్నదానం చేశారు. ఆయన మాట్లాడుతూ దాతలు ఎవరైనా అన్నదానం చేయాలనుకుంటే స్థానిక తెదేపా కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు బిఎంకె రవిచంద్ర, డా॥ వెంకటేష్, సురేష్, జయరాం నాయుడు, మిట్టపల్లి చలపతి, పిఎస్ సతీష్‌కుమార్, మహిళా నేతలు అనసూయ, చంద్రకళ, సుగుణమ్మ, సింధు, ఐటిడిపి నరేష్, రవి,చిన్నాలు పాల్గొన్నారు.

రామకుప్పం మాజీ ఎంపిపి ఆంజనేయప్ప మృతి

రామకుప్పం, నవంబర్ 5 ప్రభాతవార్త

రామకుప్పం మాజీ ఎంపిపి ఆంజనేయప్ప శనివారం మృతి చెందారు. రామకుప్పం తొలి ఎంపిపిగా ఎన్టీఆర్ హయాంలో ఈయన పనిచేశారు. అనంతరం వైకాపాలో చేరి జడ్పీటిసి అభ్యర్థిగా గతంలో పోటీచేసి ఓడిపోయారు. అయితే అనారోగ్యంతో ఆయన మృతి చెందారు. ఈయన మృతిపై మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. అఖిలపక్ష నేతలు జడ్పీటిసి నితిన్‌రెడ్డి, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి సుబ్రమణ్యం, మండల కన్వీనర్ బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, నేతలు లక్ష్మీనారాయణరెడ్డి, రఘుపతి, రాధాకృష్ణారెడ్డి, దేశం నేతలు ఆంజనేయరెడ్డి, మునస్వామి సంతాపం వ్యక్తం చేశారు.

తీరనున్న విద్యుత్ సమస్యలుః పెద్దిరెడ్డి

సదుం,నవంబరు 5 ప్రభాతవార్త
మండల పరిధిలోని మారుమూల నున్న జోగివారిపల్లె పంచాయతీలో విద్యుత్ సమస్యలు తీరనున్నట్లు జడ్పీమాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి అన్నారు.శనివారం నాయనివారిపల్లె వద్ద నిర్మించనున్న 33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఆయన భూమి పూజనిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూమండలంలో చెరకువారిపల్లె పంచాయతీలో ఒక విద్యుత్ సబ్ స్టేషన్ ఉందని జోగివారిపల్లె పరిధిలో ఏదైనా మరమ్మతులు చేయాలంటే అక్కడ సబ్‌స్టేషన్‌లో ఆఫ్ చేసిన తర్వాత మరమ్మతులు చేయాల్సి వచ్చేదన్నారు. దీనితో మిగిలిన గ్రామాలలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఉండేవన్నారు.

ఈసమస్యపై సర్పంచి అనితకుమారి ఆధ్వర్యంలో పలువురు విద్యుత్ శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి విన్నవించగా ఆయన ఏకంగా విద్యుత్ సబ్‌స్టేషన్‌నే మంజూరు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పూజా కార్యక్రమాలలో ఎంపీపీ ఎల్లప్ప, జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, సింగిల్ విండోఅధ్యక్షుడు తిమ్మారెడ్డి, స్థల దాతలు గొంగి సుగుణమ్మ,నవీన్, సుజిన్, ప్రవీణ్, సర్పంచి అనితకుమారి, మండల కోఆప్షన్‌సభ్యుడు ఇమ్రాన్, చెరకువారిపల్లె సర్పంచి ఐశ్వర్య, వాటర్‌షెడ్ చైర్మెన్‌లు,రమేష్‌రెడ్డి, వెంకటరమణ, వైకాపా నాయకులు ప్రకాష్‌రెడ్డి, జనార్ధనరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రమణారెడ్డి, పాపిరెడ్డి,సుబ్బారెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, రెడ్డెప్పరెడ్డి,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

కోట ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

- ఎంఎల్‌సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి

కోట, నవంబర్ 5 ప్రభాతవార్త

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సీ వైసీపీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కోట మండలం రాఘవాపురం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఆయన కార్యకర్తలతో ఎంఎల్‌సీ ఓటర్ల నమోదుపై చర్చించారు. తనను గెలిపించాలని ఈ ప్రాంత ఓటర్లను కోరారు. ఒక్కసారి అవకాశం ఇచ్చే కోట మండలానికి పరిశ్రమలను తీసుకొచ్చి నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తానని చెప్పారు. ఇటీవల కేశవరం సర్పంచ్ మునుస్వామి తండ్రి గురవయ్య మృతిచెందారు. ఆ మేరకు గురుస్వామి నివాసానికి వెళ్లి శ్యాంప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట చిట్టేడు సొసైటీ ఛైర్మన్ ఉలవకాయల ప్రసాద్, గురుస్వామి, వేణురెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఉప్పల ప్రసాద్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

రవీంద్రభారతిలో ఆర్‌బీఎస్ క్లబ్ వేడుకలు

సూళ్లూరుపేట, నవంబర్ 5 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని శ్రీరవీంద్రభారతి హైస్కూల్‌లో శనివారం ఆర్‌బీఎస్ క్లబ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చేరెడ్డి ప్రవీణ్ ఆధ్వర్యంలో 1 నుంచి 9వ తరగతి విద్యార్థుల్లో ప్రతి తరగతికి ముగ్గురిని ఎంపిక చేసి వారికి ఆంగ్ల భాషలో శిక్షణ అందజేశారు. అనంతరం వీరు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఎంపిక చేసిన అంశంపై ఇంగ్లీష్‌లో ప్రసంగించారు. స్పీచ్ థెరపిని ఆంగ్ల భాషలో అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను హైస్కూల్లో చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ క్లబ్ వేడుకలు ప్రతి నెలా జరిగేటట్లు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆర్‌బీఎస్ క్లబ్ తరపున విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

దివ్యాంగుల జీవితాల్లో వెలుగు భవిత

సూళ్లూరుపేట, నవంబర్ 5 ప్రభాతవార్త

అంగవైకల్యం శరీరానికి మాత్రమే అని, మనసుకు కాదని మానసిక ధైర్యాన్ని కల్పిస్తూ దివ్యాంగుల భవిష్యత్‌లో వెలుగులు నింపేందుకు మార్గదర్శిగా నిలుస్తున్న సూళ్లూరుపేటలోని భవిత కేంద్రంలో దివ్యాంగులకు ఆటలు, చిత్రలేఖనం, రాయడం చదవడం వంటి అంశాలలో వ్యక్తిగత వికాసం పొందేందుకు శిక్షణ ఇస్తారు. అలాగే శారీరక వైకల్యం ఉన్న వారికి ఫిజియోథెరపి, వినికిడి లోపం ఉన్న వారికి స్పీచ్ థెరపి వంటి ప్రక్రియలు చేపడుతున్నారు. ఈ ప్రక్రియ మొత్తం భవిత స్కూల్ ఉపాధ్యాయురాలు వీటీ భార్గవి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. భవిత కేంద్రానికి వచ్చే దివ్యాంగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్సులు అందజేసి వారికి కేంద్రానికి వచ్చేందుకు ఆసక్తి కల్పించేందుకు కృషి చేస్తున్నారు. భవిత కేంద్రానికి రాలేని వారికి ప్రతి శనివారం రిసోర్స్ ఉపాధ్యాయులు ఇంటికి వెళ్లి పేరెంట్స్ కౌన్సిలింగ్, హోమ్ బెస్ట్ ఎడ్యుకేషన్‌ను నేర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి వారికి స్టైఫండ్ సమగ్ర శిక్షా అభియాన్ వారు అందిస్తున్నారు. దివ్యాంగుల్లో సాంకేతిక నైపుణ్యం పెంపొందించేందుకు కంప్యూటర్ విద్యను నేర్పి వారికి విద్యలోనూ రెండు మూడేళ్ల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిని సాధారణ విద్యార్థులతో కలిసి చదువుకునేలా చేసేందుకు మానసికంగా సిద్ధం చేస్తున్నారు. ఈ విధంగాదివ్యాంగులుభవితకేంద్రంలోభవిష్యత్‌కు మెరుగులు దిద్దుకునేందుకు ఏర్పాటు చేసి కొంతమంది దాతల సహకారాన్ని తీసుకొని దివ్యాంగులకు సేవలు అందించడంలో ముందంజలో ఉన్నారు.

హెచ్‌వ్యాక్ కంపెనీలో అవగాహన ఒప్పందం

కోట, నవంబర్ 5 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రముఖ హెచ్‌వ్యాక్ కంపెనీ డ్రువిల్ హెచ్‌వాక్ ఇంజనీర్స్ సూళ్లూరుపేటవారితోఅవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల డైరెక్టర్‌డాక్టర్‌విజయకుమార్‌రెడ్డిచెప్పారు.ఈసందర్భంగా విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణ, ఉపాధి అవకాశాలను కల్పించుకోవచ్చని పేర్కొన్నారు. డ్రువిల్ హెచ్‌వ్యాక్ సంస్థ ఎండీ అమృతరావు తమ కళాశాల పూర్వ విద్యార్థి కావడం తమకెంతో గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం అమృతరావు మాట్లాడుతూ రాబోవు కాలంలో ఈ సాంకేతికతతో ఉపాధి అవకాశాలు మన దేశంతో పాటు ఇతర దేశాలతో మెండుగా ఉంటూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రముఖ సంస్థలైన టాటా, ఇస్రో, శ్రీసిటీ, హెచ్‌పీసీఎల్‌లలో తమ సేవలను కొనసాగిస్తున్నామని చెప్పారు. మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ విక్రమ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఒప్పందం ద్వారా అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.శ్రీనివాసులు, డాక్టర్ శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ నూతన భవనానికి ఎన్‌సీఆర్ పేరు పెట్టాలి

కోట, నవంబర్ 5 ప్రభాతవార్త
నెల్లూరు జిల్లా పరిషత్ నూతన భవనానికి దివంగత నేత, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేరు పెట్టాలని కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, గూడూరు మండలాల జడ్పీటీసీ సభ్యులు శనివారం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మను కలిసి వినతిపత్రం అందజేశారు. 2006లోనే నాటి మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వద్ద ఈ విషయాన్ని ప్రస్తావించారని, ఆయన జిల్లా పరిషత్ భవనానికి ఎన్‌సీఆర్ పేరు పెట్టాలని జీఓ కూడా విడుదల చేశారని గుర్తు చేస్తున్నారు. ఆ నేపథ్యంలో పాత జిల్లా పరిషత్ భవనానికి ఎన్‌సీఆర్ పేరు పెట్టారని, ప్రస్తుత నూతన భవనానికి అదే జీఓను కొనసాగించాలని జడ్పీ ఛైర్‌పర్సన్‌ను కోరినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశంలో సభ్యుల తీర్మానం ఆమోదించిన అనంతరం ఎన్‌సీఆర్ పేరు పెడతామని జడ్పీ ఛైర్‌పర్సన్ తెలిపారన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

ఓజిలి, నవంబర్ 5 ప్రభాతవార్త

విద్యతోనే సమాజంలో గౌరవంతో పాటు ఉన్నత శిఖరాలను అందుకోవచ్చని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రగతి సేవా ట్రస్ట్ అధ్యక్షుడుకె.చంద్రశేఖర్‌విద్యార్థులకు సూచించారు. ఓజిలి మండలంచిలమానుచేనుజడ్పీఉన్నతపాఠశాలలో శనివారం గూడూరు ప్రగతి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకొని డాక్టర్లు, ఇంజినీర్లు, ఉపాధ్యాయులు, ఇతర ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. సెక్రటరి జి.చంద్రశేఖర్,హెచ్‌ఎంఅనసూయ,కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్‌రావు, గజేంద్రరెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

పందుల బారి నుంచి కాపాడండి

నాయుడుపేట రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త
పందుల బెడద నుంచి తమను కాపాడాలని నాయుడుపేట మున్సిపల్ పరిధిలోని స్వర్ణముఖి ఏటి గట్టున ఎస్టీ కాలనీ వాసులు వేడుకుంటున్నారు. గత 30 ఏళ్లుగా ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లు వారు తెలిపారు. ఇదిలావుంటే మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు కలిసి ఆ నివాసాలకు 20 అడుగుల దూరంలో పందులకుశాశ్వతంగాషెడ్లు వేసి అక్కడే ఉండే విధంగా చర్యలు తీసుకున్నారని వాపోయారు. సమీపంలోనే పందులు ఉండటంతో కాలనీలో ఒక్కపూట అన్నం తింటూ రెండు పూటలా ఆకలితో ఇబ్బందులు పడుతున్నామని కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నెలరోజులు అవుతున్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదంటూ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డిని కలిశారు. ఆయన స్పందించి తన బృందంతో ఎస్టీ కాలనీకి వెళ్లి పరామర్శించారు. అక్కడ నుంచి నేరుగా మున్సిపల్ కమిషనర్‌నుకలిశారు.15రోజుల్లోగాసమస్యపరిష్కరిస్తామనికమిషనర్‌మామీఇచ్చారనితెలిపారు. తెలుగుదేశం పార్టీపట్టణఅధ్యక్షులుకందలకృష్ణారెడ్డి,పట్టణప్రధాన కార్యదర్శి నాన్నబాలసుబ్బారావు, తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరి దార్గ రాజేంద్ర, ఇమిడిశెట్టి వెంకటేశ్వర్లు, జోలపాలెం నారాయణ ,గుంటమడుగు సుగుణమ్మ,బిట్రగుంట గీతారెడ్డి, మల్లం రవికుమార్, కాశి నాగరాజు, ఎస్టీ కాలనీవాసులు పాల్గొన్నారు.

కోట ఆసుపత్రికి అంతర్గత రోడ్డు

కోట, నవంబర్ 5 ప్రభాతవార్త

కోటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కి గ్రావెల్ రోడ్డు వసతి సక్రమంగా లేక ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే ఆసుపత్రి ప్రాంగణమంతాబురదమయంగామారుతుంది. ద్విచక్ర వాహనదారులు, ప్రజలు ఈ బురదలో ఆసుపత్రికి రాలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కోట ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ బి.రాజా స్పందించారు. ఈ రోడ్డు విషయమై గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్‌తో మాట్లాడారు. ఆ మేరకు ఆర

వర్షాకాలం: పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

-వాలంటీర్లు కీలకంగా వ్యవహరించాలిః
-కమిషనర్ బాలాజి నాయక్

శ్రీకాళహస్తి, నవంబర్ 5 ప్రభాతవార్త

వర్షాకాలం మొదలౌతుంది. వాలంటీర్ల వ్యవస్థ,సచివాలయ వ్యవస్థ కీలకంగా పని చేయాలని కమిషనర్ సూచించారు. వేసవి కాలం నుంచి వర్షాకాలానికి వాతావ రణం మారుతుంది. ఈ మార్పుతో రక రకాల సీజనల్ వా ్యధులు సోకటం సహజం. అయితే దోమలతో మలేరియా జ్వరాలు ప్రబలితే ఇబ్బంది కాబట్టి మున్సిపల్ పారిశుద్ధ్యం శాఖ అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి.బాలాజి నాయక్ పారిశుద్ధ్య విభాగం అధికారులతో సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా కమిషనర్ పట్టణం నుంచి అందుతున్న సమస్యల్ని పారిశుద్ధ్యశాఖ దృష్టికి తెచ్చారు.నేడు పరిపాలన విస్తృతమైంది. గతంలో వార్డుల్లో ప్రజా ప్రతినిధులు మాత్రమే ఉండే వారు. నేడు వార్డుల్లో వాలంటీర్లు, కార్యదర్శులు వచ్చారు.వార్డుల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.జనం ఇబ్బంది పడకుండా మున్సి పల్ అధికారులుస్పందించాల్సి నఅవసరం ఎంతైనా ఉందన్నారు. వార్డుల్లో ప్రజలతో వాలంటీర్లు మమేకమై అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.స్వచ్ఛ సర్వేషాన్‌లో భాగంగా తడి చెత్త పొడి చెత్తల్ని వేర్వేరు చేసి మున్సిపల్ వాహనాలు, బండ్లకు ప్రజలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు,సిబ్బంది సమన్వయంతో పని చేయాలి. ప్రజలు మున్సిపాలిటితో సహకరించాలని పిలుపు నిచ్చారు.

డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థినికి ప్రశంసలు

పుత్తూరు, నవంబరు 5 ప్రభాతవార్త :

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థిని జి.హరిణి ఈ నెల 20వ తేదీన గుజరాత్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేష్ విశ్వ విద్యాలయంలో జరిగే ముందస్తు రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనడానికి తిరుపతిలోని ఎస్వీ యూనివరి ్శటీ నుంచి ఎంపికైనందుకు కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులు రెడ్డి శనివారం ఆమెను అభినందించారు. ఎస్వీ వర్సిటీ నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికవగా అందులో పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన విద్యార్థిని ఎంపికవడం పట్ల అధ్యాపకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వీరయ్య, ఐక్యుఎసి సమన్వయకర్త డాక్టర్ విష్ణుప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె.శ్రీనివాసులు, ఫిజికల్ డైరక్టర్ సూర్యబాబు పాల్గొన్నారు.

శివయ్య సేవలో పల్లికొండేశ్వరాలయ చైర్మెన్

శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి అతిథుల తాకిడి పెరుగుతుందది. ఈ నేపథ్యంలో శనివారంఆలయానికి సామాన్య భక్తులతో పాటు విఐపిల తాకిడి కూడా పెరిగింది. దాంతో ధర్మకర్తల మండలి చైర్మెన్‌అంజూరు తారక శ్రీనివాసులు వచ్చిన అతిథులకు దర్శనాల్లో ఎలాంటి లోటులే కుండా ఏర్పాట్లు చేసారు.ఈ నేపథ్యంలో పల్లికొండేశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ మునిశేఖర్ కుటుంబసభ్యులతో విచ్చేసారు. వారికి స్థానిక ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు,తీర్థప్రసాదాలుఅ ందించారు. స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను చైర్మెన్ అందజేశారు.చైర్మెన్‌తో పాటు కార్యకర్తలు కోళ్ళూరు హరినాథ్‌నాయుడు,బాల గౌడ్, తేజు స్వాగతం పలికారు.

ఆసుపత్రి దారిలో నవడగలమా?

ఓ వైపు పందులు,మరో వైపు వ్యర్థాల దుర్గంధం

శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి వెళ్ళే మార్గం దుర్గంధ భరితంగా మారిందని సిపిఐ శనివారం మున్సిపల్ కమిషర్ బాలాజి నాయక్‌కు ఫిర్యాదు చేసారు.ఏరియా ఆసుపత్రి రోడ్డు మార్గం ప్రధానంగా మారింది. ఎస్‌డికె నగర్, చెంచులక్ష్మి కాలనీ,వివిధ రాజకీయ పార్టీ కార్యాలయాలు,ప్రభుత్వ జూనియర్ కళాశాలలు వెలసి ఉన్నాయి. అయితే ఇక్కడ ప్రతి ఆదివారం చేపల బజార్ నిర్వహిస్తారు. రాత్రి వేళల్లో ఈ మార్గం పందుల విడిది గృహంగాను పట్టణంలోని వ్యర్థాలను డంప్‌చేయుటకు నిలయంగా మారిందని వివరించారు. ఇక్కడే బాలుర హాస్టల్, ఆర్‌అండ్‌బి కార్యాలయం సచివాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్,ఓ ప్రైవేటు పాఠశాల ఉంది. అయితే రోడ్డు మార్గం గతుకుల మయంగా మారిందని ఫిర్యాదు చేసారు.అలాగే పందులకు రాత్రి విశ్రాంతి భవనంగా మారింది. ఇక్కడ పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ఈ దారిని బాగుచేయాలని పారిశుద్ధ్యం చేపట్టాలని వినతి పత్రం అందించారు.ఈ మేరకు పుల్లయ్య, గురవయ్య, మణి తదితరులు పాల్గొన్నారు.

దళితుల స్థలాలను అక్రమించుకుంటున్న అధికార పార్టీ మద్దతు దారులు

శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి సమీపంలోని రాజీవ్ నగర్‌లో గతంలో పట్టాలు పొంది వివిధ కారణాలతో ఇళ్లు నిర్మించుకోలేని స్థలాలను కొందరు అధికార పార్టీమద్దతు దారులు అక్రమించుకుంటున్నారని శనివారం దళిత రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు,బిజెవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు మల్లెపల్లె రాజా రాతమూలకంగా ఫిర్యాదు చేసారు. కైలాసగిరి కాలనీలో 2004-2009లో అప్పటి శాసనసభ్యుడు భూషణమ్మ,లక్ష్మీదేవికి పట్టాలు మంజూరు చేసారని అయితే తమ స్థలాలను కొందరువైకాపా మద్దతు దారులుగా చెబుతున్న చిర్రి నాగేశ్వరరావు, యాసారపు సుబ్రమణ్యం, అంజూరు సుధాకర్,అంజూరు గిరి అనే వారు దౌర్జన్యంతో ఆక్రమించుకున్నారని ఆరోపించారు. స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,తహశీల్దార్ జరీనా, జిల్లా కలెక్టర్ స్పందించి దళితులకు రక్షణ కల్పించాలని కోరారు.

ఎస్‌టి కాలనీ వాసులకు దుప్పట్లు పంపిణీ

తొట్టంబేడు, నవంబర్ 5 ప్రభాతవార్త

ఓం శ్రీ సత్యసాయి అన్నప్రసాద మరియు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పొయ్య గ్రామ సమీపంలో ఉన్న రామానాయుడుఎస్‌టి కాలనీలో మండల వైకాపా సీనియర్‌నాయకులు ఉన్నం.వాసుదేవనాయుడు ఆధ్వర్యంలో దుప్పట్లును పంపిణీచేశారు. కన్వీనర్ ఎల్.పాండురంగయ్య మాట్లాడుతూ నిరుపేదలకు సేవచేయాలన్న సంకల్పంతోనే తాము ముందుకెళ్తున్నామని అంతేకాకుండా పట్టణ ప్రాంతాలు, దళితవాడల్లో ప్రతిరోజు నిత్యాన్నదాన ప్రసాదాన్ని పంపిణీచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో చెంగయ్య, రవిబాబు, రాంబత్తిరెడ్డి, వాసుదేవరావు, సుబ్రమణ్యంరెడ్డి, అన్వర్,మ ఉరళీ, లలితమ్మ, మల్లీశ్వరి నలిని, చెంచులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మత్తుతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

-సీనియర్ సివిల్‌జడ్జి

శ్రీకాళహస్తి, నవంబర్ 5 ప్రభాతవార్త



మత్తు పదార్థాలుతో యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సీనియర్ సివిల్‌జడ్జి బేబిరాణి అన్నారు. శనివారం మత్తు పదార్థాల నిర్మూలన మరియు విద్యార్థుల అక్రమరవాణా నిర్మూలించడంపై పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ కళాశాలలో అవగాహన సమావేశాన్ని ఏర్పాటుచేశారు. సీనియర్ సివిల్‌జడ్జి మాట్లాడుతూ విద్యార్థులకు మానవహక్కులు, విధులు గురించి అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఇంటి నుంచి జాగ్రత్తగా కళాశాలకు మరియు కళాశాల నుంచి ఇంటికి జాగ్రత్తగా చేరుకోవాలని, పరిసర ప్రాంతాలను గమనిస్తూ సందేహం ఉంటే వెంటనే ఉపాధ్యాయులకు లేదా పారాలీగల్ వాలంటీర్ల ద్వారా తమకు తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలకు, వృద్ధులకు, న్యాయ సహకారం ఉచితంగా అందిస్తామని ఏఊరిలో ఉన్నా ఏసమస్య ఉన్నా వెంటనే 15100 నంబర్‌కు పోన్‌చేసి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో అర్బన్ సిఐ అంజూయాదవ్, న్యాయవాదులు మల్లికార్జునయ్య, సునీత, కోర్టు సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

-శిరస్త్రాణంతోనే రక్షణ..డిఎస్‌పి

శ్రీకాళహస్తి, నవంబర్ 5 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని,ద్విచక్రవాహనచోదకులుహెల్మెట్ తప్పని సరిగావాడితేప్రమాదాలను తగ్గించుకోవచ్చని శ్రీకాళహస్తి డివైఎస్‌పి ధర్మవరపు విశ్వనాథ్ తెలిపారు. శనివారం పట్టణంలోని విక్రమ్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను, ట్రాఫిక్‌తో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూనేడుయువత అతివేగంతో ద్విచక్రవాహనాలను నడుపుతున్నారని ఇది ఎంతో ప్రమాదకరమన్నారు.ప్రతిఒక్కరుహెల్మట్ ధరించి వాహనాలను నడిపాలని కోరారు. మద్యం సేవించడం, లైసెన్సు, వాహన రికార్డులు లేకుండా నడపడం నేరమన్నారు. ఎంవిఐ దామోదరనాయుడు మాట్లాడుతూ వాహనాలు నడిపేటపుడు జాగ్రత్తగా నడపాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ వెంకటప్ప, ట్రాఫిక్ ఎస్ఐ విజయకుమార్‌నాయక్, అర్బన్ ఎస్ఐ తిమ్మయ్య, ట్రాఫిక్ ఎఎస్ఐ జనార్ధన్‌నాయుడు, ట్రాఫిక్ సిబ్బంది బాలాజీ, వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్లదాడి అమానుషం

శ్రీకాళహస్తి, నవంబర్ 5 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై జరిగినరాళ్ళదాడిని తిరుపతి తెలుగుదేశంపార్టీ పార్లమెంటు అధ్యక్షురాలు చక్రాల.ఉష ఖండించారు. ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడుకు పోలీసులు భద్రతతో పాటు ఎన్ఎస్‌జి భద్రతను పెంచాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు పర్యటనలో విద్యుత్‌కటిచేసి రాళ్ళదోడాడులు చేయడం పికిరిపంద చర్యలు అని ఇప్పటికి ప్రతిపక్ష నాయకుడు బాబుమీద మూడోసారి దాడి జరగడం అని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో లలితమ్మ, ఠాగూర్ దంపతులు వారి బిడ్డ విషయంలో టిడిపి నాయకుల సహకారం కోరగా వారికి అండగా నిలిచి న్యాయం కోసం పోరాటాలు చేస్తే వైకాపా నాయకులు తప్పుడు కేసులు బనాయించి బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ప్రజల పక్షాన ఎప్పుడు తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందన్నారు.

పారిశుధ్యంపై దృష్టిసారించిన పంచాయతీ

రేణిగుంట, నవంబరు 5 ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధుల ప్రబలకుండా రేణిగుంట పంచాయతీ సర్పంచ్ నాగేషం పారిశుధ్యంపై శనివారం దృష్టి సారించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, వైకాపా మండల ఇన్‌చార్జి పవిత్రరెడ్డి సూచనల మేరకు పంచాయతీ పరిధిలోని అన్ని వీధులను పారిశుధ్య కార్మికుల చేత శుభ్రం చేయించారు. కాలువల పూడికలు తీయించి మురుగునీరు ప్రవహించడానికి అడ్డంకులు లేకుండా చేయించారు. మెయిన్ డ్రైనేజీ కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాల చెత్తను తొలగించారు. అన్ని వీధుల్లోని కాలువల్లో బ్లీచింగ్ చల్లించి దోమలు ప్రబలకుండా ద్రావణాలను పిచికారి చేయించారు. ఈ సందర్భంగా చెత్తను వీధుల్లో వేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. దోమల నివారణ కోసం పంచాయతీలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ చేయిస్తామన్నారు. సర్పంచ్‌తో పాటు కార్యదర్శి విజయభాస్కర్ ఉన్నారు.

అన్నమాచార్యలో ముగిసిన శిక్షణ శిబిరం

రేణిగుంట, నవంబరు 5 ప్రభాతవార్త:

రేణిగుంట మండలం కరకంబాడి అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా జరుగుతున్న సీఏటీఐఏ సాఫ్ట్‌వేర్‌పై హాండ్స్ ఆన్ శిక్షణ శనివారం ముగిసింది. శిక్షణలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, డిసాల్ట్ సిస్టమ్స్ శిక్షకులు రూకేష్‌రెడ్డి, సుమోహన్ క్యాటయా మెకానికల్ విభాగం విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ నాథము నిరెడ్డి విద్యార్థులకు సాఫ్ట్‌వేర్లపై అవగాహన కల్పించారు. శిక్షణలో విభాగాధిపతులు బాలాజీ, కుమార్, కుమార్, సుధీర్‌రెడ్డి, చైతన్యరెడ్డి, అనేక విషయాలను విసిదీకరించారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న కళాశాల చైర్మన్ గంగిరెడ్డిని అందరూ అభినందించారు.

ఆకట్టుకున్న సంగీత విభావరి

తిరుపతి,నవంబర్ 5ప్రభాతవార్త:

ఎస్వీయూలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భాను నిర్వహణలో శనివారం సాయంత్రం అన్నమాచార్యకీర్తనలు సంగీత విభావరి జరిగింది. గాయకుడు విష్ణుప్రసాద్.మృదంగం నాగరాజు,నాదముని, రాజశేఖర్ పక్కవాయిద్యాలపై సహకారం అందించారు. ప్రతి శనివారం స్వామివారికి సంగీత విభావరి నిర్వహిస్తారు ఈసందర్భం గా కళాకారులను రాయలసీమరంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కెఎన్‌రాజ, అక్కిపల్లిమునికృష్ణయ్య, సుబ్రమణ్యంయాదవ్, విజయకుమార్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి సన్మానించారు.

చంద్రబాబు క్షేమం కోసం టిడిపి ప్రత్యేక పూజలు

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 5 ప్రభాతవార్త:

నిన్నటి రోజున టిడిపి జాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృష్ణా జిల్లానందిగామలో చేసిన రోడ్ షోలో ఆయనపై జరిగిన రాళ్ల దాడి విషయం విధితమే.దీనిని ఖండిస్తూ ఆయన క్షేమం కోసం శనివారం స్థానిక అలిపిరి పాదాల వద్ద తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు ఆధ్వర్యంలో తెలుగు యువత,తెలుగు మహిళ,టిఎన్ఎస్ఎఫ్ విభాగాల నాయకులు 108 కొబ్బరికాయలు కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మీడియాతో రవినాయుడు మాట్లాడుతూ నందిగామలో ప్రజల సమస్యలు తెలుసుకోవాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు బాదుడే బాదుడు కార్యక్రమం పెడితే వచ్చిన లక్షలాది మంది ప్రజల స్పందన చూసి ఓర్చుకోలేని వైసిపి నేతలు జగన్ ప్రోత్సాహంతో తమ అధినేతపై రాళ్ల దాడి చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహయాదవ్,మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ,ఆర్‌పి.శ్రీనివాసులు,కుమారి,బ్యాంకు శాంతమ్మ,హేమంత్‌రాయల్,తెలుగు యువత నాయకులు కరణం సందీప్,శ్రీనివాస్‌యాదవ్, శ్రీరామ్, వెంకటేష్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

16వ రోజుకు చేరిన మోహిత్‌రెడ్డి పాదయాత్ర

తిరుచానూరు,నవంబర్ 5 ప్రభాతవార్త:



తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహా పాదయాత్ర శనివారం నాటికి 16వ రోజుకు చేరింది.ఇందులో భాగంగా బ్రాహ్మణపట్టు పంచాయితీలో ఆయనకు తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎంపిటిసిలు యోగానందరెడ్డి, ఇంద్రాణిరెడ్డి,సర్పంచ్ నాగజ్యోతి,మాజీ సర్పంచ్‌తండ్లంసుబ్రహ్మణ్యంరెడ్డిలుఘనంగాస్వాగతం పలికి ,గజమాలతో సత్కరించారు.అనంతరం బాణాసంచాల నడుమ గడప గడప కార్యక్రమం నిర్వహించి, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాడిపేట సర్పంచ్ ధనమునిరెడ్డి, ముండ్లపూడి సర్పంచ్ సురేష్‌రెడ్డి,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పరస్పర సహకారంతో మరింత వ్యాపారం

-అగ్రి డీలర్లు సమావేశంలో తీర్మానం

తిరుపతి,నవంబర్ 5ప్రభాతవార్త:

తిరుపతిజిల్లాలో వ్యవసాయరైతులకు సంబంధించిఅవసరమైనఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లు అందరూపరస్పరంసహకరించుకుంటూ వ్యాపారాలు సాగించుకోవాలని డీలర్లు తీర్మానించారు. తిరుపతి జిల్లా ఏర్పాటైన తరువాత తొలిసారిగా తిరుపతిలోని స్పిక్ గెస్టుహౌస్‌లో 34మండలాలకు చెందిన డీలర్లు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డీలర్లు తమ వ్యాపారాలు, వినియోగదారులైన రైతులకు సేవలు తదితర అంశాలపై చర్చించారు. జిల్లాస్థాయిలో ఉన్న వాళ్ళు ప్రతిరోజూ సంబంధిత విభాగాల అధికారులతో మాట్లాడి సమన్వయం చేసుకుంటూ డీలర్లందరికీ సహాయసహకారాలు అందించాలని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్కరికి ఏ సమస్య వచ్చినా అందరూ ఐక్యంగా మద్దతుగా నిలవాలని తీర్మానించారు. ఈ సమావేశంలో అగ్రి డీలర్లు ఎం.తిమ్మారెడ్డి, లక్ష్మీనారాయణ, కుమారస్వామినాయుడు, బాబురెడ్డి, వెంకటరమణారెడ్డి, కోటేశ్వరరావు, తిరుపతి జిల్లాలోని ఎరువులు, పురుగుమందుల ,విత్తనాల డీలర్లు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో ఒకరు మృతి

నగరి, నవంబరు 5 ప్రభాతవార్త :

మునిసిపాలిటీ పరిధిలోని నగరి - ఏకాంబరకుప్పం రైల్వే స్టేషన్ల మధ్య ఎగువ ట్రాక్‌లో ఆదివారం ఉదయం జరిగిన రైలు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. రైల్వే ఎస్ఐ కె.రవి తెలిపిన మేరకు వివరాలిలా వున్నాయి. మృతుడు నీలి రంగు హాఫ్ షర్ట్, నీలం రంగు లుంగీ ధరించి వున్నాడు. కుడి చేయిపై ఎంజిఆర్ అని రెండాకుల గుర్తు ముద్రించి వుంది. ప్రమాదంలో మృతదేహం గుర్తు పట్టని విధంగా నుజ్జయిపోయింది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యక్తిని గుర్తు పట్టిన వారు 9963126342 నెంబరుకు తెలియజేయాలని పోలీసులు కోరారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

నగరి, నవంబరు 5 ప్రభాతవార్త :

మండలంలోని ఎం.కొత్తూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు హరిప్రసాద్ వర్మ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ న్యాయవాది సోమసుందరం, న్యాయవాది జగదీష్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పలు చట్టాలను వివరించారు. స్వేచ్ఛా హక్కు, విద్యార్జన హక్కు, బాల కార్మికుల చట్ట, యాంటీ ర్యాగింగ్ చట్టాల కోసం తెలిపారు.

నేడు క్షత్రియ సంఘం వివాహ పరిచయ వేదిక

పుత్తూరు, నవంబరు 5 ప్రభాతవార్త

క్షత్రియ యువతీ, యువకులకు వారి కుటుంబాల మధ్య వారధిగా వుండాలనే ఉద్దేశ్యంతో తిరుపతికి చెందిన రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల ఆరో తేదీన సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో మొదటి సారి వివాహ పరిచక వేదికను నిర్వహిస్తున్నట్టు సంఘ కార్యవర్గ సభ్యులు శనివారం తెలిపారు. సభ్యులు మాట్లాడుతూ పరిచయవేదికతో పాటు కార్తికమాస వన భోజనాల కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ గత నెల 25వ తేదీ వరకూ జరిగిందని అందులో 264 కుటుంబాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని తెలిపారు. ఆరో తేదీన జరిగే కార్యక్రమంలో స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవచ్చన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరుకు చెందిన రేవా యూనివర్శిటీ ఛాన్సలర్ శ్యామరాజు పాల్గొంటారని తెలిపారు. కార్తీక వన భోజన కార్యక్రమానికి వచ్చే ఆత్మీయ కుటుంబ సభ్యులు అక్కడ నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో క్షత్రియ సంఘం గౌరవాధ్యక్షుడు సుదర్శనం రాజు, అధ్యక్షుడు డాక్టర్ కొండూరు అశోకరాజు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరాజు, కోశాధికారి మనోహర్‌రాజు, కార్యవర్గ సభ్యులు రవిశేఖరరాజు, నారాయణబాబు, శ్రీధర్‌రాజు, బీరేంద్రవర్మ, హేమసుందరవర్మ, రాధాకృష్ణమరాజు, ఎం.సురేంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

ఆర్టీసీని ప్రభుత్వంలో కలిపిన ఘనత జగన్‌దే!

-ఉద్యోగులు సిఎంకు రుణపడి ఉండాలి -ఆర్టీసీ బోర్డు డైరెక్టర్ ఎ.రాజారెడ్డి

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 5 ప్రభాతవార్త:

ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదని ఏపిఎస్ఆర్టీసీ బోర్డు డైరెక్టర్ ఎ.రాజారెడ్డి కొనియాడారు.ఆయన సంస్థ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాక తొలిసారిగా తిరుపతి విచ్చేసిన సందర్భంగా శనివారం స్థానిక ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు.గతంలో స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో నష్టాలలో ఉన్న ఆర్టీసీని ఆదుకుని పునరుద్ధరించడం జరిగిందన్నారు.అంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వం ఆర్టీసీకి ఎలాంటి సహాయ సహకారాలు అందించకపోగా,ప్రైవేటీకరించాలని ప్రయత్నించిందన్నారు. తన సేవలను గుర్తించి సంస్థ డైరెక్టర్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి,సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి,సంస్థ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాజారెడ్డి చెప్పారు.

వైభవంగా శ్రీ దేశమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

ఆలయ ధర్మకర్త రాగూరు చంద్రశేఖర్

చంద్రగిరి, నవంబర్ 5 ప్రభాతవార్త:

స్థానిక కొత్తపేటలోని శ్రీ దేశమ్మ వారి దేవాలయంలో శనివారం 30వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త రాగూరు చంద్రశేఖర్ తెలిపారు. 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయానికి ఎల్లలు వేసి పుష్పాలంకరణ చేశారు. ఉదయం ఆలయంలో అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. మూడు దశాబ్దాలుగా అమ్మవారి సేవలో తరించడం ఆనందంగా వున్నట్లు ఆయన తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు మాపాటి నారాయణ (రవి), రిటైర్డ్ హెడ్ వార్డర్ ఏనుగుల పోతన, రాగూరు నిత్యానందం, రాగూరు బాలకోటి, ఇంజినీర్ కార్తికేయన్, కోలా బుజ్జి, ఏనుగుల గోపాల్ ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కె.చంగల్రాయులు, భాగ్యలక్ష్మి, హర్షవర్ధన్, లోకేష్, నిర్మల, జ్యోతి, మురళీశ్వరి, శ్రీనివాసులు, ఏ.శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఎముకల సామర్థ్య పరీక్షను చేయించుకోవాలి

-ఆర్థో వైద్య నిపుణులు డాక్టర్ సుకుమార్

తిరుపతిరూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త:

ఆరోగ్య సంరక్షణ కోసం 40 సంవత్సరాలు పైబడివారందరూ తప్పనిసరిగా ఎముకల యొక్క సాంద్రత పరీక్షలను తప్పనిసరిగా చేయించుకోవాలని ప్రముఖ ఎముక వైద్య నిపుణులు డాక్టర్ సుకుమార్ సూచించారు. శ్రీసాయి సుధా మల్టీ స్పెషాలిటీ సౌజన్యంతో తుమ్మలగుంట నలందనగర్‌లోని ఫిజియోథెరపి పిట్నెస్, కంటి విభాగం ఆధ్వర్యంలో శనివారం ఉచిత ఎముకల సాంద్రత పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ ఎముకల యొక్క సాంద్రత వాటి యొక్క పటిష్టత పరీక్షలను ఉచితంగా నిర్వహించి, తీసుకోవాల్సి జాగ్రత్తలను వివరించారు. ఎముకల సామర్థ్యం క్షీణత వల్ల కాళ్లు నొప్పులు, కీళ

ప్రపంచ దేశాలకు రైతు భరోసా కేంద్రాలు ఆదర్శం

- రైతు పక్షాన పోరాడటంతోనే ఉద్యాన పంటల అభివృద్ధి - జిల్లాకు భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు - డిప్యుటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు

చిత్తూరు, నవంబర్ 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన రైతు భరోసా కేంద్రాలు ప్రపంచంలోని పలు దేశాలు, దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని డిప్యుటీ సిఎం నారాయణస్వామి, రాష్ట్ర భూగర్భ గనులు, విద్యుత్, అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు అన్నారు. చిత్తూరు నగరంలో శనివారం మామిడి గుజ్జు పరిశ్రమ యాజమానులు, రైతులు, ఇతర కొనుగోలుదారుల సమస్యలను పరిష్కరించడానికి ఆధునిక లాబరేటరీలను డిప్యుటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యుటీ సిఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు పరిశ్రమలను జిల్లాకు తీసుకు రావడానికి కృషి చేస్తోందన్నారు. జిల్లాలో రహదారు విస్తరణ కార్యక్రమం భారీగా జరుగుతుండటంతో భవిష్యత్తులో అనేక పరిశ్రమలు చిత్తూరు జిల్లాలో ఏర్పాటు కానున్నాయన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంను లాభసాటిగా మార్చడానికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులు విత్తనం కొనుగోలు నుండి పండించిన పంటను అమ్మే వరకు పూర్తి సహకారం అందించడానికి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ రైతు భరోసా కేంద్రాల్లో అందుతున్న సేవల గురించి దేశంలోని పలు రాష్ట్రాల నుండి అధికారులు వచ్చి పరిశీలించి వెళ్ళారని అలాగే ఇతర దేశాల నుండి పలువురు వచ్చి అధ్యాయనం చేసి తమ దేశాల్లో సైతం ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకొంటామని పేర్కొన్నా రన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి అభివృద్ధికి కట్టమంచి బాలకృష్ణారెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఎగుమతులు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఇటీవల సిఎం, గవర్నర్ చేతుల మీదుగా కట్టమంచి బాలకృష్ణారెడ్డి వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకొన్నార న్నారు. ప్రకృతి వైపరీత్యాల కోసం 3 వేల కోట్ల రూపాయల నిధులు ఏర్పాటు చేసి రైతులు పంటలు నష్టపోకుండా ఈక్రాప్ బుకింగ్, ఈకెవైసిలను పకడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా చిత్తూరులో పండ్ల పరిశ్రమల యాజమానులు, కొనుగోలుదార్లకు మంచి వాతావరణంలో ఒక కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నంద్యాల ఎంపీ, అపెడ ఛైర్మన్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఉద్యావన పంటల్లో మామిడి ప్రధానమైనదని, చిత్తూరు జిల్లాలో ఈ పరిశ్రమ అభివృద్ధికి వాతావరణంతో పాటు పలు పరిశ్రమలు కేంద్రీకృతం కావడం అభినందనీ యమన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ భవనం ఉపయోగించుకొని పరిశ్రమల యాజమానులు, రైతులు, కొనుగోలుదారులు సేవలు పొందాలన్నారు. జిల్లా పండ్ల పరిశ్రమల కార్యదర్శి గోవర్ధన్ బాబి మాట్లాడుతూ పండ్ల పరిశ్రమల యాజమానులు, కొనుగోలుదార్లు, రైతులకు ఉపయో గకరంగా వుండటానికి అత్యాధునిక పరిజజ్ఞానంతో లేబరేటరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా నాణ్యమైన ఉత్పత్తులు సాధించడానికి అవకాశం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రెడ్డప్ప, నంద్యాల ఎంపీ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ భరత్, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, ఎంఎస్ బాబు, రాష్ట్ర ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారులు జ్ఞానేంద్రారెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, మేయర్ అముద, చుడా ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి, చిత్తూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాహుల్‌రెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలిపిరి నడకమార్గంలో భక్తులను అవమానిస్తున్నారు

-శ్రీనివాసం వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేయండి -శ్రీనివాససేతు పిల్లర్లపై స్వామివారి నామాలు సబబేనా? -"డయల్ యువర్ ఇఓ"లో భక్తులు

తిరుమల,నవంబర్ 5 ప్రభాతవార్తప్రతినిధి: అలిపిరి నడకమార్గంలో భద్రత సిబ్బంది భక్తులను తనిఖీ చేసే సమయంలో అవమానిస్తున్నారని చెన్నై నుంచి అశోక్‌కుమార్ తెలిపారు. దీనిపై ఇఓ ఏవి ధర్మారెడ్డి స్పందిస్తూ భద్రత కారణాల రీత్యా తనిఖీలు నిర్వహిస్తారని, భక్తుల పట్ల అవమానకరంగా ప్రవర్తించకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అవమానించి ఉంటే క్షమాపణలు చెబుతున్నానన్నారు. తిరుపతి నుంచి యువరాజు మాట్లాడుతూ శ్రీనివాసం వసతి సముదాయాల వద్ద రోడ్డు దాటేందుకు భక్తులు ఇబ్బంది పడుతున్నారని, బ్రిడ్జి ఏర్పాటుచేయాలని కోరారు. ఈ ప్రశ్నపై ఇఓ సమాధానంగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్,ఎస్‌పికి తెలియజేసి సమస్య పరిష్కరించే ఏర్పాటు చేస్తామన్నారు. విజయవాడనుంచి ఆంజనేయులు మాట్లాడుతూ తిరుపతి శ్రీనివాససేతు వారధి పిల్లర్లపై శ్రీవారి నామాలు ఏర్పాటుచేసి వాటి మీద వాహనాలు తిరుగుతున్నాయి, ఇది మంచిదేనా అని అడిగారు. ఇందుకు సమాధానంగా ఆగమపండితులతో సంప్రదించి చర్యలు తీసుకుంటామన్నారు. ఏలూరు నుంచి వెంకటేశ్వరరావు తిరుమలలో మాకు భజనలు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. అఖండహరినామ సంకీర్తనలో పాల్గొనేందుకు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఇఓ తెలిపారు. శనివారం ఉదయం అన్నమయ్యభవనంలో డయల్ యువర్ ఇఓ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి 28మంది భక్తులు ఫోన్‌ద్వారా దర్శనాలకు సంబంధించి, ఎస్వీబిసి ప్రసారాలకు సంబంధించి తమ సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓ సదాభార్గవి,

సివిఎస్‌ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖ కుమార్, డిప్యూటీ ఇఓలు భాస్కర్, శెల్వం, ఉద్యానవన డిడి శ్రీనివాసులు, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, కేటరింగ్ అదికారి శాస్త్రి, పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, విజిఓ బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిలో వ్యవసాయ ఆధారిత పనులకు ప్రాధాన్యం

- రాష్ట్ర ఉపాధి హామీ సంచాలకులు చినతాతయ్య

చిత్తూరు, నవంబర్ 5 ప్రభాత వార్త: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనుల్లో వ్యవసాయ అధా రిత పనులు వుండేలా చూడాలని రాష్ట్ర ఉపాధిహామీ సంచా లకులు చిన తాతయ్య పేర్కొన్నారు. డ్వామా పిడి చంద్రశేఖర్‌తో కలిసి శని వారం డ్వామా సమావేశ భవనం లో రాష్ట్ర ఉపాధిహామీ సంచాల కులు ఉపాధి పనుల ప్రగతిపై మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధిహామీ సంచాలకులు చినతాతయ్య మాట్లాడు తూ ఉపాధిలో వ్యవసాయంకు పనికి వచ్చే పనులను సకాలంలో పూర్తి చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపయోగపడేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన విజిలెన్స్ విభాగం ద్వారా అమలు అవుతున్న షోషల్ ఆడిట్, రికవరీలు, విచారణలు, రెవెన్యూ రికవరీ యాక్ట్, కోర్టు కేసులపై సమీక్షించారు. జిల్లాలో అమృత్ సరోవర్ పథకం కింద జరిగే పనుల పనితీరును మరింత మెరుగుపరచుకోవాలన్నారు. అలాగే జిల్లాలో యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాల్సిన కార్యక్రమాలను వారంలోపు పూర్తి చేయాలన్నారు. అలాగే అకౌంట్స్ వ్యాలిడేషన్, ఆధార్ సీడింగ్ కార్యక్రమాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఉపాధి పనులకు వచ్చే కూలీలకు 250 రూపాయల వరకు గిట్టుబాటు అయ్యేవిధంగా పనులు కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డ్వామా అధికారులు గంగాభవానీ, ఉమావాణి, ఇతర ఎపిడిలు, ఎపిఓలు పాల్గొన్నారు.

శ్రీచెంగాళమ్మను దర్శించుకున్న ప్రభుత్వ విప్

సూళ్లూరుపేట, నవంబర్ 5 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవిని ఎంఎల్‌సీ, ప్రభుత్వ విప్ గంగుల ప్రభాకర్‌రెడ్డి శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు ముప్పాళ్లచంద్రశేఖర్‌రెడ్డి, వంకాదినేష్, ఓలేటి బాలసత్యనారాయణ, బండి సునీత పాల్గొన్నారు.

పివికెయన్ కళాశాలలో ఘనంగా మొదటి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

చిత్తూరురూరల్, నవంబరు 5 ప్రభాతవార్త: నగరంలోని పివికెయన్ ప్రభుత్వ కళాశాలలో శనివారం మొదటి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన ఎస్వీయూనివర్శిటీ ఉపకులపతి ఆచార్యకె,రాజారెడ్డి, రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ డా. పోలాభాస్కర్‌లు మాట్లాడుతూ జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా ప్రస్తుతం విద్యాసంస్థలు ఉన్నత స్థాయిలో నడుస్తున్నాయనీ, విద్యార్థులు కఠినమైన సవాళ్లలను ఎదుర్కోవటానికి వెనుకడుగు వేయవద్దనీ, వాటిని ఎదుర్కోనేందుకు బలమైన వ్యక్తిగా మారాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందించడంలో పివికెయన్ ప్రభుత్వ కళాశాల ముందుండడం చూస్తుంటే పూర్వవిద్యార్థిగా గర్వంగా వుందని ఆనందం వ్యక్తం చేసారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.ఆనందరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో అత్యున్నత ప్రమాణాలతో విద్యనందిస్తున్న కళాశాల పివికెయన్ కళాశాల అని పేర్కొన్నారు. అలాగే వివిధ కోర్సులతో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా డిగ్రీలు, బిఏ, బికాం, బియస్సీ లతో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు బంగారుపతకాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఓంకార్ ఉపాధ్యాయ(లక్నో), కడప ఆర్‌జెడి డా.డి. నాగలింగారెడ్డి, ఎస్వీయూనివర్శిటీ రెక్టార్ ఆచార్య శ్రీకాంత్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, ఆచార్య విజయభాస్కర్‌రావు, సి.జి.సురామమ్, సైంటిస్ట్ డా.టి. ఆనంద్, డా.ఎం. వెంకటరత్నం, డా.ఎ. మధుసూదనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్తీక శోభ...ఆకాశ దీపం

శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త: కార్తీకమాసం దీపాల కాంతితో ఆలయం దేదీప్యమానంగా వెలిగిపోతుంది. ఈ నేపథ్యంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ తీసుకొని ఆలయానికి సంబంధించిన బిక్షాల గాలిగోపురం,రాజగోపురం,శివయ్య గోపురాలకు విద్యుత్ దీపాల శోభను కల్పించారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా ఉంది.ఇక ఆలయ ప్రాంగణంలోని కోట మండపం వద్ద ప్రతి రోజూ ఆకాశదీపాన్ని వెలిగించటం భక్తులకు ఎంతో ఆనందం కల్గిస్తుంది.ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాన్ని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆవిష్కరించారు. వేదపండితుల వేద మంత్రాలతో ఆవిష్కరించారు.ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ఆర్‌కృష్ణారెడ్డి, వేదపండితులు, అర్చకులు ఆలయాధికారులు పాల్గొన్నారు.

8న చంద్రగ్రహణంతో కాణిపాకం ఆలయం మూసివేత

కాణిపాకం, నవంబర్ 5 ప్రభాతవార్త: చంద్రగ్రహణం సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి ఆలయాన్ని ఈనెల 8న మూసి వేస్తున్నట్లు ఆలయ ఈఓ ఎస్.రాణా ప్రతాప్ తెలిపారు. ఈనెల 8న చంద్రగ్రహణం సంభవిస్తునందున 8న ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాలను మూసివేస్తున్నట్లు తెలిపారు. తిరిగి రాత్రి 8 గంటలకు గ్రహణానంతరం ఆలయాలు తెరచి శుద్ధి చేసి స్వామివారికి పూజా కార్యక్రమాలు ఏకాంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనితో ఆలయంలో 8న ఉదయం 8 గంటల నుండి జరిగే అన్ని ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు తెలిపారు. 9న వేకువజామున నుండి యధావిధిగా భక్తులకు మూలమూర్తి దర్శనం వుంటుందని, ఆర్జిత సేవలు యధావిధిగా వుంటాయని ఈవిషయాన్ని భక్తులు గమనించాలని ఈఓ ఎస్.రాణా ప్రతాప్ తెలిపారు.

వర్షం పడితే చిత్తడే

పాలసముద్రం, నవంబర్ 5 ప్రభాతవార్త: పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీ పరిధిలోని వనదుర్గాపురం- అత్తిమం జేరిపేట రహదారి చిత్తడి అయ్యింది. ఈ రహదారి మరమ్మత్తు చేయడానికి పంచాయతీ నిధులు పుష్కలంగా వున్నప్పటికీ స్థానిక సర్పంచ్, పంచా యతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రహదారి పొడవునా పెద్ద గుంతలు వుండటంతో చిన్నపాటి వర్షం కురిస్తే గుంతల్లో వర్షపు నీరు నిల్వ వుండి పాఠశాల, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు, ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ఈ క్రమంలో ఇటీవల వర్షపునీరు నిల్వ వున్న గుంతల్లో కొంతమంది విద్యార్థులు పడిపోయి పాఠశాలకు వెళ్ళని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని ప్రజలు వేడుకొంటున్నారు.

స్విమ్స్ యూనివర్శిటీలో పిజి కోర్సులకు రెండవ విడత కౌన్సిలింగ్

తిరుపతినగరం,నవంబర్ 5 ప్రభాతవార్త: స్విమ్స్ యూనివర్శిటీ నందు 22-23వ విద్యా సంవత్సరానికి గాను ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల కొరకు గ్రాడ్యుయేషన్ కోర్సుల నందు రెండవ విడత కౌన్సిలింగ్ జరుగుతుందని రిజిస్ట్రార్ ఓ ప్రకటనలో తెలిపారు. బిఎస్‌సి (నర్సింగ్), ఫిజియోథెరఫీ (బి.పి.టి), బి.ఎస్.సి (పారామెడికల్) కోర్సులకు గాను వెబ్ కౌన్సిలింగ్ ఆప్షన్స్‌ను 7వ తేదీ నుండి 9వ తేదీలల్లో స్విమ్స్ వెబ్‌సైట్ **https://svimstpt.ap.nic.in** ను సందర్శించాలన్నారు.

అందుబాటులోకి ఫ్యామిలీ డాక్టర్

సత్యవేడు,నవంబర్ 5 ప్రభాతవార్త : నెలలో రెండు రోజుల పాటు ఫ్యామిలీ డాక్టర్ ఫిజిషియన్ అందు బాటులో ఉంటారని వైద్యాధికారి మురళీకృష్ణ తెలి పారు. శనివారం సత్యవేడు పట్టణంలోని గంగమిట్ట వద్ద ఫ్యామిలీ డాక్టర్ ఫిజిషియన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు దాసుకుప్పం పీహెచ్‌సి వైద్యాధికారి మురళీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌ల పరిధిలో నెలలో రెండు రోజుల పాటు గర్భిణీలకు, బాలిం తలు, చిన్నపిల్లలకు వైద్యసేవలు అందించనున్నట్లు ఆయన తెలియజేశారు. అంతేకాక 14రకాల డాయాగ్నస్టు రాపిడ్ కిట్‌లతో పరీక్షలు కూడా నిర్వహిం చడం జరుగుతుందన్నారు. అంతేకాక ప్రజలకు ఆరోగ్యశ్రీ సేవలపై కూడా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామీణులకు కూడా వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావడానికే ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో దాసుకుప్పం పీహెచ్‌సి సూపర్‌వైజర్ కృష్ణయ్య, ఎం.ఎల్.హెచ్.పి మేఘన, హెల్త్ అసిస్టెంట్ షణ్ముఖనాద్, ఆరోగ్య కార్యకర్తలు ద్రాక్షాయణి, వెంకటలక్ష్మి, 104డీఈవో జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాల్ట్ ఆర్ట్‌తో విరాట్ కోహ్లీ చిత్రం

కుప్పం, నవంబర్ 5 ప్రభాతవార్త : మాజీ టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ జన్మదినం సందర్భంగా కుప్పంకు చెందిన ప్రముఖ చిత్రకారుడు పూరీ ఆర్ట్స్ పురుషోత్తం సాల్ట్ ఆర్ట్‌తో విరాట్ చిత్రాన్ని గీసి అబ్బుర పరచాడు. కుప్పం ప్రాంతానికి చెందిన పురుషోత్తం ప్రముఖ నటుడు సోనూసూద్ సహకా రంతో స్థానికంగా కోవిడ్ సమయంలో ప్రజలకు సహాయ సహకారాలు అందజేశాడు. అలాగే తనలో దాగున్న అద్భుత కళలను బయటిప్రపంచానికి చాటి చెప్పాలనే లక్ష్యంతో హైదరాబాదు చేరుకున్న పురుషోత్తం అక్కడ తన చేతిలో రూపుదిద్దుకున్న వివిధ రకాల చిత్రాలతో పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నేతల ప్రశంసలు పొందుతూ ముందుకుసాగుతున్నాడు.

గణనాధునికి వెండి కిరీటం బహూకరణ

కాణిపాకం, నవంబర్ 5 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారికి శనివారం ఓ భక్తుడు సుమారు లక్ష రూపాయల విలువ గల వెండి కిరీటాన్ని విరాళంగా అందజేశారు. విశాఖపట్నం కు చెందిన వెంకట సూర్య నితిన్ అనే భక్తుడు సుమారు లక్ష రూపాయల వ్యయంతో సుమారు 1.300 కిలోల వెండితో ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి కిరీటా న్ని ఆలయానికి విరాళంగా అంజే శారు. ఈకిరీటాన్ని దాత కుటుంబ సభ్యులతో కలసి ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపనరెండెంట్ కోదండపాణికి అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

నిర్దిష్ట సమయంలో నీటి సరఫరా చేయండి : కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 5 ప్రభాతవార్త : తిరుపతి నగరంలో నిర్దిష్ట సమయంలోనే త్రాగునీరుసరఫరా చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. నగరంలోని 26 వార్డులోని సున్నపువీధి బండ్లవీధి, తిలక్ రోడ్డు, జబ్బార్ లే ఔట్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శనివారం కమిషనర్ తనిఖీ చేసారు. ప్రతి రోజు పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరణకు వస్తున్నారా? త్రాగు నీరు వస్తున్నాయా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది వస్తున్నారని నీరు సరైన సమయంలో సరఫరా చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ ఇకపై అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో నిర్దిష్టమైన సమయంలో నీరు సరఫరా అయ్యేలా చూడాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు ఎవ్వరూ కూడా కాలువల్లో చెత్త పడేయరాదని, తమ సిబ్బందికి తడి, పొడి చెత్త వేరుగా అందించాలన్నారు. కాగా సున్నపు వీధిలో బోరు, బండ్లవీధి నాలుగుకాళ్ల మండపం నుంచి గ్రూప్ థియేటర్ వరకు సిసి రోడ్డు అవసరం ఉందని వైసిపి నాయ కులు ఉదయ్ వంశీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ వెంట ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ హరికృష్ణ, శానిటరి సూపర్‌వైజర్ సుమతి, శానిటరి, అమెనిటీ సెక్రటరీలు ఉన్నారు.

కక్ష సాధింపు ధోరణితోనే కేసు పెట్టారు

తొట్టంబేడు, నవంబర్ 5 ప్రభాతవార్త : కక్ష్య సాధింపు ధోరణితోనే శోభన్‌బాబు మరో ఇద్దరిపై కేసులు నమోదు చేశారని తాటపర్తి గ్రామస్తులు పేర్కొన్నారు. మండలంలోని తాటిపర్తి గ్రామంలో నివాసం ఉంటున్న ఆర్.పట్టాభి నాయుడు, ఆర్.చెంగమ్మలకు ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో పెద్దవాడు కమలాకర్, రెండో కుమారుడు సుధాకర్‌లు ఉన్నారు. శుక్రవారం పొలంలో సుధాకర్ వరినాట్లు వేసుకుంటున్న సంఘటనకు సంబంధించి పట్టాభి నాయుడు మట్లాడుతూ తన పెద్ద కుమారుడు కమలాకర్ ఎప్పటి నుంచో ఇంటి వెళ్ళిపోయాడని ఎవరిలో మహిళను వివాహం చేసుకుని తిరిగి వచ్చి తనకు ఆస్తిలో వాటా ఇవ్వాలని వాగ్వివాదాలు చేయగా ఆస్తి తన పేరుమీద కాదని, తన భార్య చెంగమ్మపేరుపైఉందని తెలిపారు. మొత్తం 6.50ఎకరాల్లో తొలుత కమలాకర్‌కు 13గుంటలు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగా తిరిగి వివాదానికి రావడంతో మరో 15గుంటలు కలిపి మొత్తం 2.50ఎకరాలు భూమిని పెద్దకుమారుడుపై రిజిస్ట్రేషన్ చేశామని మిగిలిన భూమిని తమ బాగోగులు చూసుకుంటున్న చిన్నకుమారుడు సుధాకర్ పేరుపై రిజిస్ట్రేషన్ చేశామని తెలిపారు. తన పెద్దకుమారుడు కమలాకర్ వివాహం చేసుకున్న మహిళ తమ ప్రాంతానికి చెందినది కాదని కమలాకర్ తండ్రి వివరించారు. శుక్రవారం ఉదయం తన చిన్న కుమారుడు తనకున్న పొలంలో వరినాట్లువేస్తుండగా కమలాకర్, భార్య అనూరాధలు అడ్డుపడి వరినాట్లు వేయరాదని వాగ్వివాదానికి దిగారని ఈనేపథ్యంలో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఎంపిటిసి భర్త శోభన్‌నాయుడు అక్కడకి చేరుకుని ఇద్దరికి సర్దిచెప్పేందుకు ప్రయత్నించగా కమలాకర్ భార్య అనూరాధ అడ్డుకుని శోభన్‌నాయుడు చొక్కాపట్టుకుని చింపివేయడంతో పాటు తన దుస్తులు కూడా ఆమే చించివేసుకుని, రాళ్ళతో తానే తన చేతులపై గీసుకుని, మంగళసూత్రాన్ని తీసివేసి తన వద్దే దాచుకుందని వివాదం జరుగుతున్న సమయంలో అక్కడే ఉన్న మనోహర్ తెలిపాడు. గ్రామంలో ఎవరికి ఆపదవచ్చినా, సమస్య వచ్చినా పరిష్కరించే వ్యక్తి శోభన్ ఒక్కరే అని ఆయనపైన బయటి నుంచి వచ్చిన ఓమహిళ కేసు బనాయించడం మంచిదికాదన్నారు. ఈ సంఘటనపై ఎస్ఐ రాఘవేంద్రను వివరణ కోరగా సుధాకర్ పిర్యాదు మేరకు కమలాకర్, అనూరాదలపై కేసు నమోదు చేశామని, అనూరాధ పిర్యాదు మేరకు శోభన్‌నాయుడు, సుందరనాయుడు, బాలాజీలపై మరో కేసునమోదు చేశామని పేర్కొన్నారు.

జగనన్న క్రీడా సంబరాలు లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

తిరుపతి క్రీడ, నవంబర్ 5 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికారసంస్థ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తిరుపతి ఆధ్వర్యంలో జగనన్న క్రీడా సంబరాల లోగోను చెన్నా రెడ్డి కాలనీలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డిచే ఆవిష్కరించారు.అలాగే చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిచే తుమ్మలగుంటలోని తమ స్వగృహంలో జగనన్న క్రీడా సంబరాల లోగోను ఆవిష్కరించారు. ఇందులో చీఫ్ కోచ్ ఉమాశంకర్, శిక్షకులు పాల్గొన్నారు.

మిస్ అండ్ మిసెస్ ఐండియన్ ఐకాన్ ఫైనల్‌కు 'భావన'



చంద్రగిరి, నవంబర్ 5 ప్రభాతవార్త: మిస్ అండ్ మిసెస్ ఐండియన్ ఐకాన్ దివా సీజన్-2 ఫైనల్‌కు భావన ఎంపిక కావడం చంద్రగిరికి గర్వకారణంగా నిలుస్తున్నది. స్థానిక పాతపేట, బాలజీ నగర్‌కు చెందిన గోపికృష్ణ, లక్ష్మీ దంపతుల కుమార్తె తిరుపతి మహిళా విశ్వవిద్యాల యంలో బయో టెక్నాలజీ ద్వితీయ సంవత్సరం అభ్యశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మే నెలలో అనంతపురం వేధికగా నిర్వహించిన మిస్ ఆంధ్ర బెస్ట్ ఐకాన్ పోటీలలో సత్తాచాటిన భావన నాటి నుండి జాతీయ స్థాయి పోటీలకు సంసిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ముంబయ్‌కి చెందిన కెజెఎం డ్రీమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ జాతీయ స్థాయి మిస్ అండ్ మిసెస్ ఐండియన్ ఐకాన్ దివా సీజన్-2 పోటీలకు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఆన్‌లైన్ ద్వారా 1000 మంది నుండి దరఖాస్తులను స్వీకరించిన కెజెఎం మొదటి విడతలో 300 మందిని ఫిల్టర్ చేశారు. రెండవ విడత 300 మందిలో 20 మందిని సెమీ ఫైనల్‌కు ఎంపిక చేశారు. ఇందులో సెమీ ఫైనల్‌కు వెళ్ళకనే మొదటి ఫైనలిస్ట్‌గా భావనను ప్రకటిస్తూ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వచ్చే ఏడాది జనవరిలో ముంబ